నవభూమి
హైదరాబాద్
09 ఏప్రిల్,2025 బుధవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

## జంట బాంబు పేలుళ్ల కేసులో
# హైకోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఈ నేపథ్యంలో ఈ కేసులో హైకోర్టు తీర్పుపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. 2013లో అంటే.. నాటి యూపీఏ హయాంలో ఈ బాంబు పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా.. మరో 130 మంది తీవ్రంగా గాయపడ్డారు.ఈ బాంబు పేలుళ్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఫాస్ట్ ట్రాక్ కోర్టు.. 2016లో యాసిన్ భత్కల్‌తో సహా ఐదుగురికి ఉరి శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఈ కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ముద్దాయిలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలో ఉన్న సంగతి తెలిసిందే.

2013 ఫిబ్రవరి 21వ తేదీన హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్ నగర్‌లో పేలుళ్లు సంభవించాయి. ఈ దాడిలో 18 మంది మరణించారు. 130 మందికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ కేసును %చీ×ూ% (జాతీయ దర్యాప్తు సంస్థ)దర్యాప్తు జరిపింది. ఈ కేసు విచారణలో భాగంగా 157 మంది సాక్ష్యాలను రికార్డ్ చేసింది. ఈ దర్యాప్తులో ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడని తేలింది.

ఇక నిందితులలో అసదుల్లా అఖ్తర్, వకాస్, తెహసీన్ అఖ్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్ నిందితులుగా ఉన్నారు. మూడేళ్లపాటు జరిపిన విచారణ అనంతరం.. నిందితులకు మరణశిక్ష విధించింది. ఈ కేసుతో పాటు పలు ఉగ్రదాడుల్లో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో బీహార్- నేపాల్ బోర్డర్‌లో అరెస్ట్ చేశారు. ఢిల్లీ (2008), దిల్‌సుఖ్ నగర్ పేలుళ్ల కేసుతో పాటు ఇతర కేసుల్లో అతడు దోషిగా తేలాడు. దీంతో అతడు తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో దోషులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. అంతేకాదు.. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం.. దోషులందరికీ ఉరిశిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. కాగా.. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల కేసుపై ఎన్ఐఏ సుదీర్ఘంగా విచారణ జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. సుమారు 45 రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్ర ఉందని.. దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది.

**ఉరిశిక్ష పడింది వీరికే..**

ఈ కేసులో ఏ2 అసదుల్లా అక్తర్ ( యూపీ), ఏ3జియ ఉర్ రహమాన్ ( పాకిస్థాన్), ఏ4 మహమ్మద్ తహసీన్ అక్తర్ హాసన్ ( బీహార్ ), ఏ5 మహమ్మద్ యాసిన్ భత్కల్, ఏ6 అజాజ్ షేక్ సమర్ అర్మాన్ (మహారాష్ట్ర) ఉన్నారు. అయితే ప్రధాన దోషి అయిన రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. అంతేకాకుండా బాంబు పేలుళ్లలో కీలకంగా వ్యవహరించిన ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాది సయ్యద్ ముక్బల్ అనారోగ్యంతో గత ఏడాది జులైలో గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు.

కాగా.. దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్లలో 17 మంది మృతి చెందగా.. 130 పైగా గాయాలు అయ్యాయి. దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టాండ్‌లో మొదటి బాంబ్ పేలగా.. 100 మీటర్లు దూరంలో ఏ1 మిర్చి సెంటర్ వద్ద రెండో బాంబ్ బ్లాస్ట్ అయ్యింది. సైకిల్‌పై టిఫిన్ బాక్స్‌లో బాంబ్ పెట్టి పేల్చారు ఉగ్రవాదులు. సాయంత్రం 6:58:38 గంటలకు మొదటి పేలుడు, ఆరు సెకన్ల వ్యవధిలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ తో 6:58:44 గంటలకు రెండో పేలుడు సంభవించింది. ఈ పేలుళ్లలో అనేక మంది బాధితులుగా మిగిలారు. వారంతా టెర్రరిస్ట్ బాంబ్ బ్లాస్ట్ విక్టిమ్స్ అసోసియేషన్ పేరుతో బాధితుల సంఘం ఏర్పాటైంది. ప్రతి ఏటా కోణార్క్ థియేటర్ వద్ద బాధిత కుటుంబాలు నివాళులు అర్పిస్తున్నారు. ఈ కేసులో దోషులకు ఉరిశిక్ష ఖరారు అవడంతో బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

**దోషుల తరఫున వాదించింది ఎవరంటే**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.

అయితే నిందితుల్లో ఒకరైన ఏ6 అజాజ్ షేక్ సమర్ అర్మాన్ తరపున న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ ఈ కేసును హైకోర్టులో వాదించారు. ఈ కేసులో వీరి ప్రమేయం లేదన్నారు. వీరికీ ఏం తెలియదన్నారు. హైకోర్టు తీర్పుపై తాము మరికొద్ది నెలల్లో సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని నిందితుల తరఫు న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ స్పష్టం చేశారు.

మరోవైపు ఈ బాంబు పేలుళ్ల కారణంగా 18 మంది మరణించగా.. 131 మంది గాయపడ్డారు. వారిలో పలువురు నేటికి నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో దోషులుగా తేలిన వారి తరఫున వాదించి న్యాయవాదిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో నిందితులకు ఉరి శిక్ష పడిన అనంతరం కోర్టు బయట.. న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ మీడియాతో మాట్లాడుతోన్న వీడియో వైరల్ అయింది. అతడిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. అతడిపై కామెంట్ల రూపంలో తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

2013,ఫిబ్రవరి 21వ తేదీన దిల్‌షుఖ్‌నగర్‌లోని బస్ స్టాప్, మిర్చిపాయింట్ వద్ద జంట బాంబు పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందారు. మరో 131 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉన్నాడు. మిగిలిన ఐదుగురు నిందితులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న తీర్పును వెలువరించింది. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు.

అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతో పాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం దాదాపు 45 రోజులు సుదీర్ఘ విచారణ జరిపింది. అనంతరం ఈ కేసులో తీర్పును వాయిదా వేసింది. అయితే ఎన్ఐఏ కోర్టు తీర్పును ఈ ధర్మాసనం సమర్థిస్తు ఆదేశాలు జారీ చేసింది.

# బీజేపీతో రేవంత్ వియ్యం

- బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క సీఎం రేవంత్‌రెడ్డి
- కేటీఆర్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) :** సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. మంగళవారం) బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు.

**రేవంత్‌పై చర్యలేవీ**

రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

**కేంద్రం భూముల అమ్మకం ఆపలేదా**

రేవంర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

**ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఎలా**

నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు.

**నీటి సమస్యల పరిష్కారంలో విఫలం**

తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

**1200 ఎకరాల్లో వరంగల్ సభ**

1200ఎకరాల్లో వరంగల్ బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ 25వ ఏడాదిలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈ ఏడాది మొత్తం బీఆర్ఎస్ నేతలకు సంబురాలే అని చెప్పారు. వరంగల్ సభ పర్మిషన్ కోసం వరంగల్ ఏసీపీని ఆడిగామని... తెలంగాణ డీజీపీతో నిన్న మాట్లాడానని తెలిపారు. మూడు వేల బస్సుల కోసం ఆర్టీసీని ఆడిగామని చెప్పారు. ఆదివారం సభ కాబట్టి ఎవరికి ఏలాంటి ఇబ్బంది ఉండదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

**కేసీఆర్ దిశానిర్దేశం**

అన్ని జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చర్చించారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి దిశానిర్దేశం చేశారని అన్నారు. తమ పార్టీ చరిత్రలో వరంగల్‌ది అతి పెద్ద సమావేశం అవుతుందని తెలిపారు. మే నెలలో డిజిటల్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. 2025 అక్టోబర్‌లో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని అన్నారు. మే నెల నుంచి అక్టోబర్ వరకు పార్టీ మెంబర్ షిప్, కమిటీలపై దృష్టి పెడతామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జూన్ జులైలో లోకల్ బాడీ ఎన్నికలు ఉండవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు

మియాపూర్ వద్ద లారీ బీభత్సం 4

# 27న టిఆర్ఎస్ పార్టీ జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి):** ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళిరావాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నాయకులతో సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండ గట్టాలన్నారు.. నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవు ఉన్నారన్నారు. ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు.. కార్యకర్తలు నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, వాల్ల హరీష్ రావు, కలిదిండి రోజా, రామకృష్ణ, గోపా శ్రీనివాస్, పి శ్రీకాంత్, కలీం, సిద్ధం శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు..

# ప్రొఫెసర్ ఇస్లావత్ రాంజీ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన బంజారా విద్యార్థి సంఘం నాయకులు



**కూకట్పల్లి, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) :** జెఎన్ టియుహెచ్ యూనివర్సిటీ లో నూతనంగా నియమితులైన ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టీచింగ్ డైరెక్టర్ గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఇస్లావత్ రాంజీ నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం బంజారా విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్దులు వారి ఛాంబర్ లో కలిసి శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంజారా విద్యార్థి సంఘం నాయకులు భాను ప్రకాశ్ నాయక్, బానోత్ ఆకాశ్ నాయక్ లు మాట్లాడుతూ జెఎన్ టియుహెచ్ యూనివర్సిటి లో సీనియర్ గిరిజన ప్రొఫెసరు ను గుర్తించి డైరెక్టర్ గా నియమించిన, వైస్ ఛాన్సలర్ గా భాద్యతలు తీసుకున్నా తరువాత ఇద్దరు గిరిజన ప్రొఫెసర్ల కు డైరెక్టర్లు గా నియమించినందుకు వైస్ ఛాన్సలర్ టీ.కిషన్ కుమార్ రెడ్డి కి బంజారా విద్యార్థి సంఘం తరుపున బంజార విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్ది సంఘం నాయకులు తేజవత్ రాహుల్, డీఎస్ సురేష్, సుశాంత్, జీవన్, సాయి కిరణ్ నాయక్ తదితరుల పాల్గొన్నారు

# యాకుబ్ మియా సేవలు మరువలేనివని

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** విలేకరిగా, సామాజిక కార్యకర్తగా సమాజ సేవ చేస్తూ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకొన్న యాకుబ్ మియా సేవలు మరువలేనివని మండల అఖిల పక్షం నాయకులు, చిన్న నాటి మిత్రులు అన్నారు. గార్లలో మంగళవారం జరిగిన యాకుబ్ మియా సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ యాకుబ్ మియా ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

# పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారు

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) :** పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ నందు డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై బిజెపి జిందాబాద్ అంటూ జయ జయ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వ్యాక్సిన్, ఐదు సంవత్సరాలు 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేనని అన్నారు. ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకులను, కార్యకర్తలను వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. కష్టపడే కార్యకర్తలకు



సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని, తొందరపాటు నిర్ణయాలు మంచివి కావని తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజున ఆదరిస్తున్నారన్నారు. మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం బిజెపి పార్టీ బలపడటమే నని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలలో తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన పార్టీ బిజెపి

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలలో తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన పార్టీ బిజెపి పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బాలనగర్ డివిజన్ నూతన బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని డివిజన్ లోని జాతీయ రహదారిపై హొండా షోరూం ఎదుట ఏర్పాటుచేసిన బీజేపీ జెండాను వారు ఆవిష్కరించారు, అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు, పార్టీ స్థాపించిన 45 సంవత్సరాల లో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. ఎంతోమంది పార్టీ కార్యకర్తలు నాయకుల త్యాగ ఫలితమే ఈరోజు ఈ ఘనత సాధించడం అని వారు తెలియజేసారు.అనంతరం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్ ప్రధాన కుడలి వద్ద ఉన్న పార్టీ జెండాను పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన బీజేపీ జేండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కొత్తురి రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షుడు జి.రమేష్,డివిజన్ లోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు మృతి

■ అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన జనం

■ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళి

■ దారి వెంబడి పార్థివ దేహంపై పూల వర్షం కురిపించిన అభిమానులు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్ మెట్ ప్రధాన రోడ్డు లో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం కమిటీ చైర్మన్ బడే వెంకట్రావ్ ( 75 ) ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు . గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్న వెంకట్రావ్ ఈరోజు ఉదయం 9 గంటలకు మృతి చెందారని సమాచారంతో నేరేడ్ మెట్ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి . ఆయన యువకుడిగా ఉన్న సమయం నుంచి కూడా దేవాలయం అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు .



శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం ముందు భారీ స్థాయిలో రాజగోపురం నిర్మింప చేయాలనే సంకల్పంతో వెంకట్రావ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆలయం ముందు రాజగోపురం నిర్మాణ పనులు శరవేగంగా సాగి దాదాపు పూర్తి పూర్తయి, మరో నెలలో ప్రారంభోత్సవం జరిపించాలని భావించిన సమయంలో ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పట్ల నేరేడ్మెట్ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన అంతిమ యాత్రకు ప్రజలు , ఆలయ కమిటీ నిర్వాహకులు ,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నేరేడ్ మెట్ లోని తన నివాసం నుంచి బయలుదేరిన అంతిమ యాత్ర ఆలయం ముందు నుంచి, కేశవ నగర్ మీదుగా కాకతీయ నగర్ స్మశాన వాటిక వద్దకు చేరుకొన్న ది. అక్కడ కుటుంబ సభ్యులు దహన సంస్కరణలు నిర్వహించారు.

# తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 8, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవలో స్పీకర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైఖేల్, ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డా. రఘునాథ్ బాబు అరిగేలా పాల్గొన్నారు. నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, సామాజిక సేవా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. శేరి సతీష్ రెడ్డి గతంలో నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్పీకర్‌తో పంచుకోగా, డా. రఘునాథ్ బాబు ఆధ్వర్యంలోని ఆదరణ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా సమగ్రంగా వివరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ సందర్భంగా వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు

# ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ ఎర్లీబర్డ్‌ను సద్వినియోగం పర్చుకోవాలి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లో భాగంగా ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ 5% రిబేట్ పథకంను అందరూఉపయోగించుకోవాలని సూచించినారు, ఈరోజు ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ లో భాగంగా బౌరంపేట్ వార్డు నందు వైజాగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు, 11,45,214/=, చెల్లించినారు, బహదూర్ పల్లి వార్డ్ నందు ఆహ్లాద కంపెనీ వారు 4,59,564/, గౌరీ ఆశ్రమం వారు 1,16,000/ చెల్లించినారు, దొమ్మర పోచంపల్లి నందు వెల్కమ్ కంపెనీవారు 3,53,958/ చెల్లించినారు, ఈ సదవకాశం ఏప్రిల్ 30వ తారీకు వరకు ఉంటుందని గృహ యాజమాను దారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ బి ప్రభాకర్, బిల్ కలెక్టర్స్ , వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు



# హైదర్‌నగర్ డివిజన్‌లో పిఎసి చైర్మన్ గాంధీ పాదయాత్ర

■ రాం నరేష్ నగర్ సమస్యల పరిష్కారానికి హామీ





**కూకట్‌పల్లి, ఏప్రియల్ 8, నవభూమి ప్రతినిధి :** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మౌలిక వసతుల కల్పనపై గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంకా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, మంచి నీటి సరఫరా వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, రోడ్లను దశల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన జరగనుందని తెలిపారు. అలాగే, డ్రైనేజి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మ్యాన్ హోల్‌ల వద్ద పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు. అలీ తలబ్ చెరువును శుభ్రపరచి సుందరంగా తీర్చిదిద్దే పనులు కూడా ప్రారంభించనున్నట్లు గాంధీ తెలిపారు. చెరువును శుద్ధజలంతో నింపి ప్రజల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గాంధీ కాలనీవాసులను కోరారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు

## డేటాబేస్‌లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి

# అసలైన దోషులను బయటపెట్టాలి

■ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 08 (నవభూమి ప్రతినిధి):** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) పరీక్షల వ్యవస్థలో ఇటీవల వెలుగులోకి వచ్చిన అవకతవకలపై స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గత పది సంవత్సరాలుగా జరిగిన ఎగ్జామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ, డేటాబేస్ పై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి అసలైన దోషులను సమాజం ముందుంచాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం జేఎన్టీయూహెచ్ పరిపాలన భవనం ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు జవాజి దిలీప్, రాహుల్ నాయక్‌లు మాట్లాడారు. కొత్తగా నియమితులైన విశ్వవిద్యాలయ ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సమయం ఇవ్వకపోవడం వల్లే ఈ ప్రెస్ మీట్ నిర్వహించాల్సి వచ్చిందని చెప్పారు. వారు ఆరోపించిన వివరాల ప్రకారం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పాస్‌వర్డ్ ద్వారా డేటాబేస్‌లో మార్పులు జరగడం వాస్తవమేనని, గ్రేస్ మార్కుల పేరుతో విద్యార్థుల మార్కుల్ని స్వచ్ఛందంగా సవరించడం జరిగినట్లు తెలిపారు. ఒక విద్యార్థికి ఒక సబ్జెక్టులో వచ్చిన జీరో మార్కును 14కి మార్చడం, మరొక విద్యార్థికి మూడు సబ్జెక్టుల్లో 0 మార్కులను వరుసగా 18, 17, 18గా మార్చడం జరిగింది అన్నారు. గతంలో అవకతవకలపై విచారణ అనంతరం తొలగించబడిన ప్రొఫెసర్ నాగరత్నను మళ్లీ నియమించడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బెదిరింపుల కారణంగానే ఆమెను తిరిగి నియమించారన్న ఆరోపణ చేశారు. బీసీ మద్దతుతో తప్పు సత్యంగా ఎలా మారుతుంది ? అని వారు ప్రశ్నించారు. ఒక గిరిజన మహిళా ప్రొఫెసర్‌ను విధుల్లో నుంచి తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఆమె ఈ స్థాయికి చేరేందుకు 25 ఏళ్ల సమయం తీసుకుందన్నది పరిగణలోకి తీసుకోవాలని, ఈ విషయంలో ఉపకులపతి పునరాలోచన చేయాలని వారు కోరారు. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు డిగ్రీ హోల్డ్‌లో ఉంచాలని చెప్పినా, ఆ విద్యార్థులు అప్లై చేసుకునేందుకు యాక్సెస్ ఎలా దొరికిందన్నదాన్ని ప్రశ్నించారు. కాల్ డేటా ఆధారంగా పరిశీలన జరిగితే నిజాలు బయటపడతాయని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను కాపాడేందుకు, అలాగే ఫలితాలపై విద్యార్థుల నమ్మకాన్ని పునఃస్థాపించేందుకు విశ్వవిద్యాలయం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘటనపై అప్పట్లో ఏర్పాటు చేసిన విచారణ కమిటీ నివేదికను ఇప్పటికీ బహిర్గతం చేయకపోవడాన్ని వారు ఖండించారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు శివ, బ్రహ్మం, కృష్ణ, ప్రసాద్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# పాజిటివ్ హాస్పిటల్‌ను ప్రారంభించిన కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 8:(న భూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ వాసులు మహేష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న పాజిటివ్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి .ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు



## గాజులు రామాపురంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ లో పాదయాత్రలో పున్నారెడ్డి కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్ డివిజన్ సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి ,రషీద్ బేగ్, సంజీవరెడ్డి బలరాం, రజాక్, గఫర్, మరలింగ ,హర్భజన్ సింగ్ , అన్వర్ ,పవన్ మొయిన్,జమీర్,లాల్ మహ్మద్, పాషా,అమీర్,ప్రసాద్, మహేష్,రహీం, రెహనా బేగం లక్ష్మి, కాజా కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాయి డివిజన్ మైనారిటీ ఉపాధ్యక్షులు సల్మాన్,అజయ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ సందీప్ గౌడ్ దేవరాజ్, సతీష్, ప్రవీణ్ మరియు డివిజన్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాణిగంజ్ డిపోలో 198వ వారు జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 8 :** ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది 198 వ వారం పూలమాలము ఈ వారము జ్ఞాన పూలమా మరియు కే నర్సింగ్ రావు కండక్టర్ టి విజయ్ కుమార్ శ్రామిక్ మరియు జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్ ఎం గోపి వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది

## సేవ్ వాటర్- సేవ్ లైఫ్‌లో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో భవాని నగర్ లో వికాస్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ్ వాటర్ సేవ్ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో




కరస్పాండెంట్ రచ శ్రీకాంత్ ప్రతాప్ రెడ్డి ఆదిశేషు వెంకటేష్ సాబేర్ చంద్రశేఖర్ సిహెచ్ శ్రీనివాస్ కమిటీ మెంబర్ పాల్గొనడం జరిగింది



# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

- మియాపూర్‌లోని ఆలయంలో 108 కళశాలతో అభిషేకం





**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 8:** మియాపూర్ గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలలో 108 కలశాలతో అభిషేకము, సింధూర అలంకరణ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు జరిపారు. మంగళవారం ఉదయం 6:00 గంటలకు 108 కళాశాలతో అభిషేకము, 6:30 గంటలకు సింధూర అలంకరణ, పత్ర పూజ, 7:00 గంటలకు అర్చన, నివేదన, మంత్రపుష్పం, మంగళహారతి, 7:30 గంటలకు తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ రామచందర్ ముదిరాజ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, కృష్ణ గౌడ్ వెంకటేష్ గౌడ్, వీరేందర్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్ మహేందర్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, రామచందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సతీష్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, సాయి గౌడ్, మియాపూర్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

# మియాపూర్ వద్ద లారీ బీభత్సం

- మద్యం మత్తులో నడిపిన డ్రైవర్
- హెూంగార్డు సింహాచలం దుర్మరణం
- ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు





**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 8:** మియాపూర్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. ట్రాఫిక్ హెూంగార్డు దుర్మరణం చెందగా మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ లారీని వేగంగా, అజాగ్రతగా నడుపుతూ పోలీస్ అంబ్రెల్లాను ఢీ కొట్టాడు. ముంబాయి జాతీయ రహదారి 65పై మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో పిల్లర్ నెంబర్ 600 యూ టర్న్ వద్ద మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు నో ఎంట్రీ విధులు నిర్వహిస్తున్నారు. భరత్ నగర్ లో బియ్యం బస్తాలు అన్ లోడ్ చేసి లారీని (ఎపి 15వై 4069) నడుపుకుంటూ తిరిగి వస్తున్న సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన డ్రైవర్ కె.శ్రీనివాస్ (35) సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో ఈ ప్రమాదానికి కారకుడయ్యాడు. ఇక్కడ కానిస్టేబుల్ రాజవర్ధన్ (పిసి–4838) సభావత్ వికెందర్ (పిసి–5134), హెూంగార్డు సింహాచలం (హెచ్.జి–1093) విధులను నిర్వహిస్తున్నారు. లారీ పోలీసు గొడుగును ఢీ కొట్టడంతో అది విరిగిపోయి సింహాచలం మీద పడింది. ప్రమాదానికి గురైన వీరిద్దరిని వికెందర్ ఆటోలో చికిత్స కోసం మదీనగూడలోని శ్రీకర ఆసుపత్రికి పంపించి డ్రైవరును మియాపూర్ పోలీసులకు అప్పగించాడు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి తీసుకెళ్లారు. తలకు తీవ్ర గాయమైన హెూంగార్డు సింహాచలం అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించగా కుడి భుజానికి గాయమైన రాజవర్ధన్



చికిత్స పొందుతున్నాడు. లారీ డ్రైవరుకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంకెన్ టెస్ట్ నిర్వహించగా 389 ఎంజిగా నమోదైనట్టు పోలీసులు పేర్కొన్నారు. వేగంగా దూసుకు వచ్చిన లారీ ఢీ కొట్టడంతో కానిస్టేబుల్ రాజవర్ధన్ కు చెందిన పల్సర్ బైక్ (టిజి 13ఎ టిఆర్ 7988), హెూంగార్డు సింహాచలంకు చెందిన యాక్టివా (ఎపి 39జె 1757) ధ్వంసం అయ్యాయి. కానిస్టేబుల్ వికెందర్ ఫిర్యాదు ప్రకారం మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

- స్మశానవాటికలో అక్రమ నిర్మాణాలు ఆపివేయాలని ఆదేశాలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 08 :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలోని హిందూ స్మశాన వాటికను మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. ఇటీవల స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా మారుస్తున్నారని, పలు నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు, ఫిర్యాదుతో స్థానిక ఎంఎల్ఏ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావన తో రంగనాథ్ స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తూ డంపింగ్ యార్డ్ గా మార్చేందుకు ప్రయత్నించడం సరికాదని అన్నారు. హిందూ స్మశాన వాటికలో ఎట్టి పరిస్థితులలో డంపింగ్ యార్డ్ తో పాటు నిర్మాణాలు చేపట్టవద్దని అల్వాల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ కు రంగనాథ్ సూచించారు. డంపింగ్ యార్డ్ కోసం కేవలం రెండెకరాల స్థలాన్ని మాత్రమే కేటాయించారని దాదాపు 5 ఎకరాలలో డంపింగ్ చేయడం సమంజసం కాదని వెల్లడించారు. గత 24 రోజులుగా హిందూ స్మశాన వాటికను రక్షించాలంటూ కాలనీవాసులు ఆందోళన చేస్తున్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలకు డంపింగ్ యార్డ్ మూలంగా సమస్యలు తలెత్తుతున్నట్లు వెంటనే డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని అన్నారు. అనంతరం రాక్ ల్యాండ్ ఎంక్లేవ్, వెంకటాపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీని సందర్శించారు. సర్వేనెంబర్ 375లో ఓ ప్లాటు ఆక్రమణకు గురైందని ఫిర్యాదుకు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం తో పాటు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, 40 కాలనీలో జేఏసీ నాయకులు, స్థానిక నాయకులు ఉదయ్ కుమార్, సుధాకర్, వీరేందర్ రావు, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, పవన్, అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మోయి సుజాత, కాలనీల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో జలగరి ఎట్టయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి శోభా యాత్ర



**పటాన్‌చెరు ఏప్రిల్ 08 (నవభూమి ప్రతినిధి)** శ్రీ రామ నవమి శుభ సందర్భంగా యావత్తు భూమండలంలో శ్రీరామ భక్తులు తమ్మ గుండెలలో కొలువై తీరిన కోదండరాముడు, అయోధ్య లో శ్రీ రాముని ప్రాణప్రతిష్ట దర్శించి భక్తకోటి కి ఈ యుగంలో మరో దీపావళీ పండగ, భక్తులు.. పటాన్‌చెరులో శ్రీ రామాలయం నుండి పటాన్‌చెరు ముదిరాజ్ అద్యక్షులు జలగరి ఎట్టయ్య ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ సీతారామయ్య వారి ఆధ్యాత్మిక రథోత్సవ శోభాయాత్ర కార్యక్రమంలో సీనియర్ నేతలు మధుసూదన్ రెడ్డి, యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్, సుజాతా ముదిరాజ్, నాగరాజు, రాము, కుందన్ ముదిరాజ్ స్వామి వారి రథోత్సవం పాల్గొన్నారు. యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, శ్రీ సీతారామయ్య రథోత్సవంలో రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కృపా కటాక్షములకు పాత్రధారులు అయ్యారు, ఈ శుభా రథోత్సవ యాత్రలో పటాన్‌చెరు పట్టణం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ సీతారామయ్య దివ్య దర్శన భాగ్యం భక్తులకు ఎంతో ఆధ్యాత్మికానందాన్ని, కలిగింపచేసింది.

# 8,9 తేదీలలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు తరలి వెళ్లిన డా.కోట నీలిమ



**ఖైరతాబాద్ ఏప్రిల్ 08 (నవభూమి ప్రతినిధి)** ఏ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈనెల 8,9 తేదీలలో జరుగనున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులూ మరియు ముఖ్యనాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏఐసీసీ సభ్యురాలు డా.కోట నీలిమ కూడా పాల్గొనడానికై అహ్మదాబాద్ బయలుదేరారు. పార్టీ పునరుజ్జీవన వ్యూహం, రాజకీయాలపై చర్చలు, అన్నిరాష్ట్రాలలో పార్టీ పటిష్ఠత మరియు భవిష్యత్ కార్యాచరణే ధ్యేయంగా ఈ మీటింగ్ నిర్వహించబడుతోందని ఈ సందర్భంగా డా.కోట నీలిమ అన్నారు

## తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ హాల్‌లో ఎంఎల్‌సిగా ప్రమాణం చేసిన విజయశాంతికి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందచేసిన కెఎస్ ఆనందరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

**ఖైరతాబాద్ ఏప్రిల్ 08 (నవభూమి ప్రతినిధి)–** శ్రీమతి విజయ శాంతి ఎం ఎల్ సి గా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ హాల్ లో ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె ఎస్ ఆనందరావు వారిని కలిసి శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.వారు ఇంకా ఎన్నో పదవులు అలకంరిచాలని కోరారు.కెఎస్ ఆనంద్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



## ప్రగతి నగర్ సాయి లక్ష్మి లేఔట్‌లో

# పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

- ఆకుల సతీష్
- ఫేక్ డ్యాంక్ మెంట్ సృష్టి ఉంచి పార్క్ స్థలం కబ్జాకు భూబకాసురులు రాజకీయం










**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి–** నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందు సర్వే నెంబరు 181 ,183 సాయి లక్ష్మి లేఔట్ లో ఓపెన్ల్యాండ్ని2002బి2003 నుంచి గ్రామపంచాయతీ నిధుల నుంచి 6.30 లక్షలు కేటాయించి పార్కుగా అభివృద్ధి చేసిన 1995 సంవత్సరంలో తప్పుడు డాక్యుమెంటల్ సృష్టించుకుని, కోర్ట్ ఆర్డర్ అంటూ హెచ్ఎండిఏ అనుమతులు పొందడంపై గతంలో ఫిర్యాదు చేసిన అనుమతులు రద్దు చేయకపోవడం కాకుండా, ఇటీవల కాలంలో మళ్లీ పార్కు స్థలంలో నిర్మాణానికి ప్రయత్నం చేయడం దానికి హెచ్ఎండిఏ వత్తాసు పలకడం పై గర్వీస్తూ తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ 1800 గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ప్రజా అవసరాలకు వినియోగించాలని పార్కు వద్ద నిరసన చేయడమే కాకుండా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ మాద్రస్ మార్కెటింగ్ ఎంటర్ప్రైజెస్ (040178/%వీజుణ/=1/ఖ6/ఎవీణూ%/29102020) వారు సర్వే నెంబర్ 181 ,183 (183) లక్ష్మి లేఅవుట్, ప్రగతినగర్, బాచుపల్లి మండలం, మేడ్చల్ జిల్లా నందు ఓపెన్ ల్యాండ్ నందు 1802 గజాల స్థలంలో ఐదంతస్తుల భవనం నిర్మాణం కోసం అప్లై చేసుకున్నారు. కానీ కానీ ప్రగతినగర్ వెంచర్ %+.వా చీశీ.1076 ఝీవ 3–5–1995 (జు1/1488/95–2 ఝీవ% 27–2–1996) ప్రకారం కాళి ప్రదేశం సర్వే నెంబర్ 183 ఓపెన్ ల్యాండ్ గా ఉంచడం జరిగింది. కానీ 2009–2014 సంవత్సరాల కాలంలో కొన్ని సంఘటన తర్వాత ప్రగతి నగర్ గ్రామపంచాయతీ వారు దాదాపు 10 లక్షల




రూపాయలు వెచ్చించి కాంపౌండ్ వాల్ నిర్మించడమే కాకుండా దీనికి ప్రగతి నగర్ పార్క్ నామకరణ చేయడం.అంతేకాకుండా పక్కనే ఉన్న రాజీవ్ గృహకల్ప నిజాంపేట్ ప్రజలు వాడుకోవడానికి అవకాశం కల్పించారు. కానీ గత 5 సంవత్సరాల నుంచి కొందరు వ్యక్తులు ఈ స్థలంపై వారి పేరు డాక్యుమెంట్లు సృష్టించుకుని, పార్కుస్థలం బోర్డును చెరిపివేసి, భవన నిర్మాణం అనుమతి %ఎవీణూ% అప్లై చేసుకున్నారు. దాదాపు 1800 గజాల పార్కుస్థలం ఈరోజు ప్రజలకు చెందాల్సిన స్థలం, ప్రైవేటు వ్యక్తులు భవన నిర్మాణ కోసమై అప్లై చేసుకోవడం కాకుండా ఆ స్థలాన్ని గత 5 సంవత్సరాల వారి ఆధీనంలోకి తీసుకొని, ఎవ్వరు రానివ్వడం లేదు. కావున ప్రజలకు సంబంధించిన ఓపెన్ ల్యాండ్ పార్కు స్థలం ప్రజలకు చేరే విధంగా అనుమతులు రద్దు చేయడమే కాకుండా, పూర్తి దర్యాప్తు చేసి ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి 10.30%ఖుఎ% ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా ఏ ఒక్క అధికారి కూడా లేకపోవడం శోచనీయం ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, వెంకటేష్, పిబి శ్రీనివాస్, ఎల్ల స్వామి, ముఖేష్, రెడ్డి,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కాంగ్రెస్ నాయకులు






**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17వ, 18వ డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, చౌదరి, ,జగదీష్ యాదవ్, కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జగన్ యాదవ్, అంజి బాబు, కృష్ణ గొల్ల, రమణి, హరీష్, జనార్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు , వెంకటేష్ పటేల్, రాజి రెడ్డి, రాజేందర్, జిత్తు , శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, రాములు నాయక్, సురేష్ రెడ్డి, శరత్, మధుసూదన్ రెడ్డి, వీర బాబు, హరియా నాయక్, సాయి, ప్రేమ్, కోటేశ్వరి, నాగిన, సాయి రాజ్, నవ్య, మౌలీశ్వర్, నారాయణ రెడ్డి, మురళి, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, లక్ష్మణ్, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, కరుణ, రామ, మొహమ్మద్, రఘు, హరి బాబు, నర్సింగ్ రావు, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ భవన్‌లో పార్టీ రజతోత్సవ సభపై సమీక్ష సమావేశం





**కూకట్ పల్లి, ఏప్రియల్ 8, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న పార్టీ రజతోత్సవ సభకు సంబంధించిన దిశానిర్దేశక సమావేశంలో మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి అధ్యక్షతన చర్చలు కొనసాగాయి. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణ రావు, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, వాణి దేవి, శంబీపూర్ రాజు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు కూడా పాల్గొని తన సూచనలు అందించారు. రజతోత్సవ సభ విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణ, పార్టీ గతి దిశలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది

## జ్ఞాన ఖడ్గం విడుదల చేసిన మాజీ ఐపీఎస్ చిరంజీవులు



**కరీంనగర్ నవభూమి ప్రతినిధి 08: ఏప్రిల్ –**ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో, మాజీ కలెక్టర్, చిరంజీవులు అందించిన జ్ఞాన ఖడ్గం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆవిష్కరణ. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు డాక్టర్ అవ్వారు వేణు కుమార్, వేముల కొండల్ గౌడ్, బొమ్మ రఘురాం నేత, బీసీ న్యాయవాది కట్ట రమేష్, తిరునాహరి ప్రవీణ్ కుమార్, న్యాయవాది నాగుల సతీష్, గుంటి మధు, న్యాయవాది రంగయ్య పటేల్, న్యాయవాది బుద్ధారం సురేష్ విశ్వకర్మ, ఎక్స్ కార్పొరేటర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్ గ్రామంలో మత్స్యశాఖ సంఘానికి ప్రొసీడింగ్

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ గ్రామంలో మత్స్యశాఖ సంఘానికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా. డిఎఫ్ సిఎసత చైర్మన్ మన్నే రాజన్న మత్స్య శాఖ



అధికారి సుకీర్తి మేడం, దుండిగల్ గ్రామం మత్స్యశాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీశైలం, కృష్ణ, సత్యనారాయణ సుమారు 200 మందికి పైగా మత్స్యశాఖ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## మంగాపురం కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పన కృషి

■ **రూ.35 లక్షలతో సీసీ రోడ్డులో పనులు ప్రారంభం**

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 8:** మంగాపురం కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. మంగళవారం 35 లక్షల రూపాయల వ్యయంతో 340 మీటర్ల దూరం వరకు నూతనంగా వెయ్యనున్న సిమెంట్ రోడ్డు పనులకు కాలనీవాసులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజ్ కంపెనీ నిమిత్తం రోడ్డు తవ్వడంతో పూర్తిగా చెడిపోవడంతో విషయాన్ని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరు చేయించామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మంగాపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాకేష్ రావు, మెంబెర్స్ ప్రెసెంట్ హనుమంత్ రావు, యశ్వంత్ రావు, పెంట రెడ్డి, శేఖర్ రావు, గోపాల్ రావు, వెంకటేశ్వర్ రావు, విజయ్ రావు, సిద్ది రామ్ రెడ్డి, సుదీర్ రెడ్డి, ప్రేమ్ రాజ్, సత్యం రావు . కాంగ్రెస్ లీడర్స్ నిమ్మ అశోక్ రెడ్డి – ప్రెసిడెంట్, వెంకటేష్, సంపత్ యాదవ్, లడ్డు రెడ్డి, దేవేందర్, కొండయ్య, ఘోసే భాయ్, నవీన్ కుమార్ లు పాల్గొన్నారు









## గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజలను హింసిస్తున్న బిజెపి

■ **సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్లు నాయకులు**

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి )** కేంద్ర ప్రభుత్వం నిన్న గ్యాస్ సిలిండర్ ధర పైన 50 రూపాయలు అలాగే పెట్రోల్ డీజిల్ పైన రెండు రూపాయల ట్యాక్స్ ను పెంచడానికి నిరసిస్తూ మంగళవారం సిపిఐ మహిళా సమైక్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద గ్యాస్ సిలిండర్తో నిరసన నిర్వహించి నరేంద్ర మోడీ ఫోటోను దగ్ధం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ వ్యాప్తంగా చమురు ధరలు, గ్యాస్ ధరలు తగ్గుతుంటే ఇక్కడి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్యాస్ సిలిండర్ పైన పెట్రోల్ డీజిల్ పైన ధరలు ఎందుకు పెంచాల్సి వస్తుందో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యారేల్ ధర 120 రూపాయలు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్ కి 65 ఉండేదని నేడు అదే చమురు బ్యారెల్ ధర 60 రూపాయలు ఉంటే పెట్రోల్ డీజిల్ ధరలు 100 రూపాయలు పైబడి ఉన్నాయని, నరేంద్ర మోడీ ధరలు తగ్గిస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచి మాట తప్పి ధరలను పెంచుకుంటూ పోతున్నాడని బిజెపి ప్రభుత్వం అంటేనే సామాన్య ప్రజల పైన ధరలు పెంచి వారిని తిండికి, విద్యకు దూరం చేసి ఉత్తర భారత దేశ వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెట్టే పార్టీ బిజెపి అని, ఈ సమస్యలను ప్రజలు చర్చించకుండా చేయడానికి దేవుడి పేరుతో,మతం పేరు తో రాజకీయం చేస్తూ అసలైన సమస్య నుండి దారి మళ్ళిస్తుంటారని కావున ప్రజలు బిజెపి హాయంలో ఉన్న ధరలను, కమ్యూనిస్టులు మద్దతుగా ఉన్న యూపీఏ ప్రభుత్వంలో ఉన్న ధరలను బేరిజు వేసుకొని ఎవరు ప్రజల కోసం పని చేస్తారో ఆలోచించాలని కోరారు. నిత్యవసర ధరలు పెరగడం వల్ల ఈ దేశంలో 80 శాతం ఉన్న హిందువులు కూడా ఇబ్బంది పడుతున్నారని హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి తన రాజకీయాల కోసమే హిందూ అనే పదాన్ని వాడుకుంటున్నది తప్పించి



హిందూ ప్రజలకు మోసం చేస్తున్నటువంటి ఏకైక పార్టీ బిజెపిని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని బిజెపి ధరలు తగ్గించకపోతే రానున్న కాలంలో బిజెపిని గద్దె దించే పరిస్థితి ఏర్పడుతుందని కావున వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.జాతీయ మహిళా సమైక్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ) జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మళ్లీ బిజెపి ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా నష్టమని కావున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలను చైతన్యవంతం చేసి పెరిగిన ధరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మహిళా సమైక్య నాయకురాలు జయమ్మ, ప్రమీల, కావ్య, సిపిఐ నాయకులు ఇమామ్, బాలరాజు, ప్రభాకర్, వెంకటాచారి, నరసింహ, బిక్షపతి, యువజన నాయకులు జంబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ ధర పెంపు నిరసిస్తూ సిపిఐ రాస్తారోకో

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** కేంద్ర ప్రభుత్వం ఒకే సారి గ్యాస్ సిలిండర్ల ధర ను 50 రూపాయలు పెంపు దల చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గార్ల లో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు అర్ధగంట సేపు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలు కాకుండా మరో పదకొండు లక్షల మంది ఉజ్వల లబ్ధిదారులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను పెంచుకుంటూ ప్రజలపై భారం మోపుతూ ఆందోళనకు గురి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధర తగ్గింపు చేయాలని డిమాండ్ చేశారు.



# జై బాపుజై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని జై బాపు.జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పలు వార్డులలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్కోఆర్డినేటర్ఉస్మాషాకీర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. డివిజన్ స్థాయి,మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు కందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,శివ కుమార్, అంజి ముదిరాజ్, నవీన్, చందర్ నాయక్, మాధవి రెడ్డి, చంద్రకళ, రేణుక రెడ్డి గార్లతో పాటు పార్టీనాయకుల,కార్యకర్తలుపాల్గొన్నారు..ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేర మేరకు జై బాపు.జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 125 డివిజన్ గాజులరామారంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ లో డివిజన్ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు..అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ టీపీసీసీ పిలుపుతో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు..బిజెపి పార్టీ గాంధీ వారసత్వాన్ని స్టార్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు..ఈ కార్యక్రమంలో పున్నరెడ్డి,బుచ్చి రెడ్డి డివిజన్ అధ్యక్షులు యండి లాయక్, అంజలి యాదవ్, సంజీవ రెడ్డి, రషీద్ భేగ్, లాల్ మహమ్మద్, మధు, ప్రసాద్, ఘఫర్, బలరాం, రహేన బేగం, లక్ష్మి, అజయ్,ఖాజా గార్లతో పాటు డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు..

# కంటోన్మెంట్లో పేదలకు ఇబ్బంది రాకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్
- వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- కంటోన్మెంట్ బోర్డ్ సమావేశాలకు ఎంపీ ఎమ్మెల్యేలకు ఓటింగ్ హక్కు కల్పించాలి
- కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నూతనంగా బిల్డింగ్ బైలాస్ రూపొందించడం పట్ల
- బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద హర్షం




**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 8 :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈదుల రాజేందర్ చెప్పారు . మంగళవారం కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బోర్ వెల్ల నిర్వహణ

నీటి చార్జీల చెల్లింపు పైన జరిగిన చర్చలో పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ , కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ లు అధికారులు తీరు పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు . కంటోన్మెంట్ బోర్డు పరిధిలో శాసన సభ్యుల రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి 516 వేసిన బోర్వెల్ల కు ప్రతినెల బిల్లులు 50 లక్షల రూపాయలు చెల్లించడం వల్ల కంటోన్మెంట్ బోర్డ్ ఆర్థికంగా చెల్లించలేకపోతుందని కంటోన్మెంట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ డి నాయక్ చెప్పారు . ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కంటోన్మెంట్ బోర్డ్ అధికారులపై ఉందని వేసవికాలంలో ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు వెనుకంజ వేయొద్దని వారు ఆందోళన వ్యక్తం చేశారు . కంటోన్మెంట్ బోర్డులో స్థానిక పార్లమెంట్ సభ్యులు , శాసనసభ్యులకు ఓటు హక్కు కల్పించడానికి తీర్మానం చేయాలని పార్లమెంట్ సభ్యులు ఈ టెల రాజేందర్ ప్రతిపాదించారు . బిజెపి ప్రభుత్వం సరియైన సమయంలో ఎన్నికలు నిర్వహించిన కారణంగా కంటోన్మెంటు పాలకమండలి సభ్యులు లేని కారణంగా ప్రజా సమస్యలు ఎక్కడికక్కడ కుంటు పడిపోయినాయని వెంటనే ఎన్నికలు జరిపించాలి లేదా జిహెచ్ఎంసి లో మెర్జ్ చేయాలని శ్రీ గణేష్ డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పాలక మండలి లేని కారణంగా సమస్యలు ఎక్కడికి అక్కడ పేరుకుపోయాయని చెప్పారు. కంటోన్మెంట్ బోర్డ్ సమావేశానికి ఎజెండా రూపొందించే ముందు తమ ప్రతిపాదనలు కూడా ముందుగానే స్వీకరించాలని ఎంపీ ఎమ్మెల్యేలు కోరారు . సమావేశానికి ముందుగానే ఎజెండా అంశాల కాపీలను తమకు అందిస్తే సంబంధిత అంశాల పైన చర్చించే అవకాశం ఉందని వారు ప్రతిపాదించారు. ఇక ముందు జరిగే సమావేశాలకు ముందుగానే సమాచారం అందిస్తామని సీఈఓ మధుకర్ నాయక్ హామీ ఇచ్చారు.

తిరుమలగిరిలో మంచిగా ఉన్న ఫంక్షన్ హాల్ ను చెత్తకుండీగా మార్చారని పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఫంక్షన్ హాల్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే చెప్తే డంపింగ్ సెంటర్ ను మరో చోటికి మార్చాలని ప్రధాన రహదారి గుండా వచ్చి పోయే వారికి దుర్గంధం వెదజల్లటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ రాజేందర్ చెప్పారు. వర్షాకాలంలో మురుగునీటి ఇబ్బంది రాకుండా మూడు ప్రాంతాల్లో 160 కోట్ల రూపాయల వ్యయంతో హెచ్ఎండిఏ ద్వారా పనులు చేపడుతున్నామని ఈవో మధుకర్ నాయక్ చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన సర్వీస్ ఛార్జీలు, టిపిటి చార్జీలు వస్తే కంటోన్మెంట్ కార్య నిర్వహణకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవచ్చునని మధుకర్ నాయక్ చెప్పారు . అయితే కేంద్ర రక్షణ శాఖ పరిధిలో పెండింగ్ లో ఉన్న సర్వీస్ చార్జీలను వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు . బోయిన్పల్లి లోని నేతాజీ నగర్ లో స్కూల్ ప్రాంతంలో తిరిగి అక్కడే సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ప్రతిపాదించారు . ఫంక్షన్ హాల్ కమ్యూనిటీ హాల్ నిర్మించడం వల్ల ఆ ప్రాంతానికి సరియైన వాహనాలు నిలిపే సౌకర్యం లేకపోవడంతో భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు . బిల్డింగ్ బైరస్ ఆమోదం కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 2006 చట్టం తర్వాత బిల్డింగ్ బైలాస్ కి మార్పులు చేర్పులకై కేంద్ర రక్షణ శాఖ ప్రతిపాదనలు కోరింది . ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎలా అనుమతిస్తుంది , స్థలం ఎంత ఉంటే ఎట్లా నిబంధనలు ఉన్నాయి అనేది పూర్తిగా నివేదిక ద్వారా తెప్పించుకొని పరిశీలించి కొత్త చట్టం ప్రకారం 2025 బిల్డింగ్ బ్యాలెన్స్ రూపొందించాలని ప్రతిపాదించారు సమావేశం బిల్డింగ్ బై లాస్ కు ఏ కగ్రీవంగా ఆమోదం తెలిపింది .సమావేశంలో సుమారు 20 ఎజెండా అంశాలను చర్చించి ఆమోదించారు. ప్రధానంగా గత సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరడం మేరకు ప్రజలకు కాల కృత్యాలు తీర్చుకోవడానికి సరైన సౌకర్యం లేని బస్తీల వద్ద మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ప్రతిపాదించారు.

**ప్రజల సమస్యలు పట్టని అధికారులు**

కంటోన్మెంట్లో అధికారులకు ప్రజల సమస్యలు పట్టడం లేదని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆందోళన చేశారు . సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో కంటోన్మెంట్ ప్రజల దాహార్తిని బాధ్యతాయుతంగా తీర్చాలని దానికి భిన్నంగా అధికారులు ప్రవర్తిస్తే ప్రజల ఆగ్రహం చూడాలని అని చెప్పారు . ప్రజలందరికీ నీటి సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కంటోన్మెంట్ బోర్డ్ అధికారులకు ఉందని అనేక అంశాల్లో బోర్డు అధికారులు ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

బిజెపి నాయకులు సివిల్ నామినేటెడ్ మెంబర్ ను మార్చడంలోనే శ్రద్ధ చూపుతున్నారు కానీ అభివృద్ధి చేయటం లేదని ఆరోపించారు.

బిల్డింగ్ బైలాస్ రూపొందించడం పట్ల

సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద హర్షం

కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో కొత్త బిల్డింగ్ బైలాస్ రూపొందించడం వల్ల అక్రమ నిర్మాణలు అరికట్టవచ్చని ఆమె చెప్పారు. గతంలో చాలాసార్లు ప్రతిపాదనలు పంపిన కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు . కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు





# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించనన్నారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ దార ప్రసాద్, మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# పీజీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాలకు సొంత భవనం నిర్మించడం తో పాటు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు శాంతి కుమార్, కేళోతు సాయి కుమార్, శ్రీ కాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గార్ల లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలో కనీసం బోధన చేసే అధ్యాపకులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో పూర్తి గిరిజన జిల్లా అయినప్పటికీ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చెయ్యలేక పోతున్నారని, పాలకులు గిరిజన పిల్లలకు విద్యను దూరం చేసే కుటలయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సొంత భవనం నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయడం తో పాటు రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నునావత్ సాయి, నరేష్, వినయ్, రాజేష్, తరుణ్, హరి చందర్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు

# మోటార్ సైకిల్ చోరీ

**టేకులపల్లి ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉంచిన మోటార్ సైకిల్ ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకొని వెళ్ళినట్లు స్థానిక ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు, పాల్వంచ పట్టణానికి చెందిన గంగపురి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి ఈ నెల 4వ తేదీన టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద తన స్ప్లెండర్ మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి, డోర్నకల్ లోని తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. మరుసటి రోజు వచ్చి చూసుకోగా మోటార్ సైకిల్ కనిపించలేదు. మోటార్ సైకిల్ ఆచూకీ కోసం అన్ని చోట్ల వెతికాడు. కానీ దొరకలేదు.దాంతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నిందితుడి వీడియో రికార్డు అయిందని ఎస్సై పేర్కొన్నారు

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధం

- శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్
- రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడికి సత్కారం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 8:** రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకోవడానికి సన్నద్ధం అవుతున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ అన్నారు. వనస్థలిపురంలోని గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకారోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు ఎవిఎన్ రెడ్డి, మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి అర్బన్ జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి శేరిలింగంపల్లి బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ జిల్లా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. బిజెపి మూల సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పార్టీ కోసం పాటుపడిన శ్రీనివాస్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్ష పదవి లభించిందని వక్తలు కొనియాడారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం ఆదేశానుసారం పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రథమ స్థానంలో ఉంటామని తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డివిజన్ల వారీగా బూత్ స్థాయి, డివిజన్ స్థాయి, మహిళా మోర్చా, యువ మోర్చా, ఓబీసీ మోర్చా, దళిత మోర్చా, గిరిజన మోర్చాతో పాటు అన్ని అనుబంధ సంస్థల కమిటీలను సీనియర్ నాయకుల సమక్షంలో నియామక ప్రక్రియను పూర్తి చేసి భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు సంసిద్ధంగా ఉంటామని రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ సభలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు తోపుగొండ మహిపాల్ రెడ్డి, కర్చర్ల ఎల్లేష్, గంగల రాధాకృష్ణ యాదవ్, మారం వెంకట్, శాంతి భూషణ్ రెడ్డి, జితేందర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో పోషణ పక్షం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో పోషణ పక్షం ( పోషణ పక్వాడ ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు మరియు కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ కు అందించాలని ఐసీ డి ఎస్ వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోషకాహార మేళాలో వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పారా ఒలింపిక్ స్వర్ణ పతక విజేత దీప్తి జీవాంజికి ఘన సన్మానం

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 8, నవభూమి ప్రతినిధి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ పారా ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం విజేత, అర్జున అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన దీప్తి జీవాంజి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, అథ్లెటిక్స్‌లో పాఠశాల స్థాయిలోనే ప్రతిభ కనబరిచి, కోచ్ నాగపురి రమేష్ శిక్షణలో రాటుదేలుతూ జపాన్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు స్వర్ణ పతకం సాధించిందని తెలిపారు. క్రీడా రంగంలో చూపిన అసాధారణ ప్రతిభకు భారత ప్రభుత్వం అర్జున అవార్డు ప్రదానం చేసిందని గుర్తుచేశారు.